PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 92 | 19 ఆదివారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

### గోదావరిలో గల్లంతైన ఐదుగురూ మృతి..

## చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి



-పోలవరం జిల్లా ఎటపాక మండలంలో విషాదకర ఘటన-గోదావరిన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన గిరిజనులు

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబుఈ ఉదంతం కలచివేసిందన్న పవన్పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఏపీలో విషాదం

### గోదావరిలో చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి

పోలవరం ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెంలో విషాదం గోదావరి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయిన గిరిజనులు గల్లంతైన వారికోసం విస్తృత గాలింపుఆంధ్రప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గొల్లగూడెం సమీపంలో గోదావరి నదిలో ఐదుగురు గిరిజనులు గల్లంతయ్యారు. వారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక మత్స్యకారులు, ఈతగాళ్ల సహాయంతో గోదావరి నదిలో గల్లంతైన వారి కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తీవ్ర గాలింపు అనంతరం వారి మృతదేహాలను వెలికి తీశారు.

## మోదీ దార్శనికతకు, భారతీయ ప్రతిభకు ప్రతీక:


### విక్రమ్-1 రాకెట్ విజయంపై పవన్ కల్యాణ్



తొలి ప్రయత్నంలోనే ఘన విజయం సాధించిన స్కైరూట్విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్సరికొత్త ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాల సరసన భారత్ నిలుస్తుందన్న పవన్భారత అంతరిక్ష పరిశోధన రంగంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ.. దేశంలోనే తొలిసారిగా ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థ 'స్కైరూట్' రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ చరిత్రాత్మక ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన శాస్త్రవేత్తలకు, స్టార్టప్ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతికత, సరికొత్త ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రయోగం ఒక చక్కటి నిదర్శనమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన దార్శనికతకు, ఆయన అందిస్తున్న ప్రోత్సాహానికి దక్కిన ప్రతిఫలమని అభిప్రాయపడ్డారు.

## షార్‌లో చారిత్రక ఘట్టం..

### కుమారుడితో కలిసి విక్రమ్-1 ప్రయోగాన్ని వీక్షించిన మంత్రి లోకేశ్




మిషన్ ఆగమన్ ద్వారా 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు

స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ అభివృద్ధి చేసిన 'విక్రమ్-1'

నాలుగు ఉపగ్రహాలతో పాటు పలు పేలోడ్లను నింగిలోకి మోసుకెళ్లిన రాకెట్

కుమారుడు దేవాన్ష్‌తో కలిసి ప్రయోగాన్ని వీక్షించిన మంత్రి నారా లోకేశ్

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర లిఖిస్తూ, తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో, హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన ఈ రాకెట్ ప్రయోగం.. అంతరిక్ష వాణిజ్యంలో దేశానికి కొత్త ద్వారాలు తెరిచింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) వేదికగా జరిగిన ఈ చరిత్రాత్మక ప్రయోగాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి వీక్షించారు.'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం మధ్యాహ్నం 12.05 గంటలకు జరిగింది. షార్‌లోని ఒకటవ ప్రయోగ వేదిక నుంచి విక్రమ్-1 రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది.

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితం

### -పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

అమరావతి, జులై 18(ప్రజా సీమ)

భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుతాటోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు.

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్.

-గతంలో పవన్ భుజానికి గాయం-హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైనం

-పవనన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేశ్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం పరామర్శించారు. ఇటీవల ముంబయిలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా "పవనన్న త్వరగా కోలుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. భుజానికి అయిన గాయం, జరిగిన శస్త్రచికిత్స వివరాలను అడిగారు. వైద్యుల సూచనల మేరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తన పరామర్శ అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని పరామర్శించాను. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. వైద్యుల సూచనలు పాటిస్తూ వీలైనంత మేర విశ్రాంతి తీసుకోవాలని సూచించాను" అని తెలిపారు.గతంలో భుజానికి గాయం కావడంతో పవన్ కల్యాణ్ కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆయన హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు.

# విక్రమ్-1' విజయవంతంపై ప్రధాని మోడీ హర్షం

-స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికి ఫోన్‌లో అభినందనలు

-ఇంజనీర్ల కృషిని ప్రశంసిస్తూ..తనను కలవాలని సందేశం

(ప్రజా సీమ)



భారత తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. 'ప్రయోగాన్ని నేను ప్రత్యశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం త్వరలో తనను కలవాలని ఫోన్ ద్వారా ఆహ్వానించారు. అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబన దిశగా షేంలోనూ మార్మోగింది' అని మోదీ వ్యాఖ్యానించారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిర్ణీత సమయం కంటే 35 నిమిషాలు ఆలస్యంగా ప్రయోగం చేపట్టినప్పటికీ.. అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేయడంతో భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

ప్రజాసీమ

# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

(ప్రజా సీమ)

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పే 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన పక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది.ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోట ఎమ్మార్వో కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం

(ప్రజా సీమ):

నెల్లూరు జిల్లా కోట మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్యాలయ సిబ్బంది కలిసి కార్యాలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, కార్యాలయం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతను ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...




# డిజిటల్ సిగ్నేచర్ సమస్యతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయి.

## అడంగల్, 1-బీ ఆన్‌లైన్‌లో వచ్చినా ప్రక్రియ పూర్తి కాక ఇబ్బందులు...

## సమస్యను వెంటనే పరిష్కరించాలని బాధితుల విజ్ఞప్తి...

(ప్రజా సీమ)

అడంగల్, 1-బీ పత్రాలను ఆన్‌లైన్‌లో పొందినప్పటికీ రెవెన్యూ శాఖ డిజిటల్ సిగ్నేచర్ అందుబాటులో లేకపోవడంతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో పడుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూముల కొనుగోలు, విక్రయాల కోసం అవజిటల్ సిగ్నేచర్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని వారు చెబుతున్నారు. దీంతో ఇప్పటికే విక్రేతలకు అడ్వాన్స్‌లు చెల్లించిన కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్ణయించిన గడువులో రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేకపోవడంతో విక్రేతలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. ఒకవైపు ఆర్థిక లావాదేవీలు నిలిచిపోగా, మరోవైపు కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై రెవెన్యూ అధికారులను సంప్రదించినా స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని, సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో కూడా తెలియజేయడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. డిజిటల్ సిగ్నేచర్ సమస్య కారణంగా అనేక రిజిస్ట్రేషన్ పత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో డిజిటల్ సిగ్నేచర్ సమస్యను వెంటనే పరిష్కరించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జగనన్న 2. సూపర్ యాప్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి.సంజీవయ్య







(ప్రజా సీమ)

పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి. జగనన్న 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించడం జరిగింది. ఇదేవిధంగా నాయుడుపేటలోని క్యాంపు కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో జగనన్న 2.0 సూపర్ యాప్ క్యూఆర్-కోడ్ ను ఆవిష్కరించిన మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య. ఈ సందర్భంగా కిలివేటి.సంజీవయ్య మీడియతో మాట్లాడుతూ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు మరియు కార్యకర్తల కోసం తీసుకువచ్చిన యాప్ ను పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని.గోవర్ధన్ రెడ్డి సూచనల మేరకు నాయుడుపేటలోని క్యాంపు కార్యాలయం నందు పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో కలసి " జగనన్న 2.0 సూపర్ ఆప్ " క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలనతో సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించిన, కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను, అవినీతి, అన్యాయాలను ప్రశ్నించిన..కనీసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగిన వారిని తీవ్రంగా వేధిస్తూ సోషల్ మీడియా వేదికల్లో ఆ సమాచారం తొలగించడం వంటి అన్యాయాలను దీటుగా ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు మరియు కార్యకర్తల కోసం జగనన్న 2.0 సూపర్ ఆప్ ను పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందని అన్నారు. సోషల్ మీడియాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన కంటెంట్ ను తొలగిస్తున్నారు. అందుకే జగనన్న 2.0 సూపర్ యాప్ ను తీసుకురావడం జరిగింది. ప్రతి కార్యకర్త యాప్ లో నేరుగా తమ అభిప్రాయాన్ని వెల్లడించవచ్చు పార్టీ నేతలంతా నేరుగా కార్యకర్తలతో టచ్ లో ఉండేలా యాప్ రూపుకల్పన జరిగిందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇందులో నిరభ్యంతరంగా చెప్పుకోవచ్చు అని తమ పై అన్యాయంగా అక్రమంగా పెట్టిన కేసులు వివరాలను పార్టీ కార్యకర్తలు పంచుకోవచ్చు అని వెల్లడించారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు అందరూ ఒకే వేదిక పై అనుసంధాన అవుతారని క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పోలీసుల వేధింపులు వంటి అంశాలను నేరుగా పార్టీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఈ యాప్ ద్వారా ఉంటుందని వివరించారు. పార్టీ నిర్వహించే సమావేశాలు, ప్రెస్ మీట్ లు, ముఖ్య ప్రకటనలు, కార్యక్రమాలు అన్ని లైవ్ ఫీడ్ రూపంలో ఇందులో ఉంటాయని యాప్ ను భవిష్యత్తులో మరింత విస్తరించి కార్యకర్తల సమస్యలపై వెంటనే స్పందించేలా అభివృద్ధి చేయనున్నారని అన్నారు. రాజకీయ వేధింపులు, పోలీసుల ఇబ్బందులను నమోదు చేసుకోడానికి పార్టీ రూపం అందించిన డిజిటల్ డైరీని సైతం ఈ యాప్ లో అనుసంధానం చేయనున్నారని వెల్లడించారు. దీంతో బాధితులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి.జనార్ధన్ రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి.రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కటకం.దీపిక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి.మాధవ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షుడు ఓట్టూరు.కిషోర్ యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి.హరినాథ్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా.భవాని శంకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దొరవారిసత్రం మండల అధ్యక్షులు అల్లూరు.రాహుల్ రెడ్డి, దొరవారిసత్రం మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేణుంబాక మునిస్వామి నాయుడు, తడ మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆర్ముగం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# డీలిమిటేషన్-మహిళా బిల్లు కోసం పెద్ద ప్లానే..!?

## వీటికోసం 2 బిల్లులు వెనక్కి.. ?

విఫలయత్నం చేసింది. చివరికి ఆ బిల్లులు గట్టెక్కకపోవడంతో ఆ తర్వాత మరింత దూకుడుగా విపక్షాల్ని చీల్చేపనిలో పడింది. ఇందులో చాలా వరకూ విజయం సాధించింది కూడా. దీంతో ఇప్పుడు డీలిమిటేషన్ - మహిళా బిల్లును నెగ్గించుకునేందుకు భారీ ప్లాన్ చేస్తోంది.ఇందులో భాగంగా ఈ కీలకమైన డీలిమిటేషన్- మహిళా బిల్లుకు ప్రాంతీయ పార్టీల బేషరతు మద్దతు సాధించుకునే క్రమంలో అడ్డుపడతాయని భావిస్తున్న ఇతర బిల్లుల్ని ఏదో రకంగా పక్కనబెట్టేస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు సిద్ధం చేసిన రెండు బిల్లుల్ని కేంద్రం తాజాగా ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒక వివాదాస్పద బిల్లు 'విక్సిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ పై వచ్చే సోమవారం జరగాల్సిన సంయుక్త కమిటీ సమావేశం రద్దు చేసింది. ఈ సమావేశంలో ఈ బిల్లుపై నివేదికను ఆమోదించాల్సి ఉంది.తీవ్రమైన నేరాలకు అరెస్టు అయిన మంత్రులను వరుసగా 30 రోజుల పాటు తొలగించాలని కోరుతూ ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నివేదిక ఆమోదాన్ని పార్లమెంట్ సంయుక్త కమిటీ వాయిదా వేసిన ఒక రోజు తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ బిల్లుల అమలును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రాంతీయ, చిన్న పార్టీల మద్దతును కూడగట్టేందుకే ఈ రెండు వివాదాస్పద బిల్లులకు సంబంధించిన ప్రతిపాదిత చట్టాలను వాయిదా వేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# వేగంగా అంతర్జాతీయ సమీకరణలు..

తన సరిహద్దులను మరింత బలోపేతం చేసుకోబోతోంది. దీనికోసం చైనా సహకారాన్ని తీసుకుంటోంది. సరిహద్దు భద్రత, ఇమ్మిగ్రేషన్ పై చైనా- పాకిస్తాన్ మధ్య వ్యూహాత్మక ద్వైపాక్షిక ఒప్పందాలు సైతం కుదిరాయి.ప్రధానంగా తమ సరిహద్దు ప్రాంతాల్లో చోటుచేసుకునే చట్టవిరుద్ధ కార్యకలాపాలు, చొరబాట్లు, ఉగ్రవాద ముప్పును సంయుక్తంగా అడ్డుకోవడమే ఈ ఒప్పందాల ముఖ్య ఉద్దేశం. చైనా నేషనల్ ఇమ్మిగ్రేషన్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం పాకిస్తాన్‌లో పర్యటిస్తోంది. దీనికి చైనా విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ క్వీ జింగ్యాంగ్ నాయకత్వం వహిస్తోన్నారు. ఇస్లామాబాద్‌లో పాక్ మంత్రి మొహిసిన్ నఖ్వీ, ఆ శాఖ సహాయమంత్రి తలాల్ చౌదరితో చర్చలు జరిపారు.

అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉమ్మడి భద్రతను పటిష్టం చేయడం ద్వారా ప్రాంతీయ స్థిరత్వాన్ని సాధించాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. ఈ నూతన ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం అక్రమ వలసలు, ఆయుధాల స్మగ్లింగ్, సరిహద్దు దాటి జరిగే వివిధ రకాల సాంప్రదాయేతర నేరాలను అరికట్టేందుకు జాయింట్ వర్కింగ్ గ్రూప్ ను నియమిస్తారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా కార్యకలాపాలు బలోపేతం చేయడానికి ఈ గ్రూప్ ప్రాధాన్యత ఇస్తుంది.ఇరు దేశాల పౌరుల ప్రయాణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు వీలుగా ఒక సమగ్ర ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేయాలని కూడా నిర్ణయించారు. సరిహద్దు భద్రత విషయంలో చైనాతో కలిసి పని చేయడం వల్ల రెండు దేశాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మొహసిన్ నఖ్వీ పేర్కొన్నారు. చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోన్నామని ఆయన స్పష్టం చేశారు.ఆధునిక రక్షణ సాంకేతికతను పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా తీవ్రవాదం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను తమకు అత్యంత నమ్మకమైన వ్యూహాత్మక భాగస్వామిగా అభివర్ణించారు జింగ్యాంగ్. భద్రతా పరంగా పాకిస్తాన్‌లోని వివిధ దర్యాప్తు, రక్షణ సంస్థల సామర్థ్యాన్ని మరింత పెంపొందించడం, సరిహద్దుల వద్ద నిఘాను పటిష్టం చేయడానికి అవసరమైన అత్యాధునిక మౌలిక వసతుల కల్పనలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. పాకిస్తాన్ మెజారిటీ సరిహద్దు ప్రాంతం అంతా కూడా భారత్ తోనే పంచుకుంటోన్న విషయం తెలిసిందే.

# పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్..

## గతంలో పవన్ భుజానికి గాయం

## ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్ర-చికిత్స

## కొన్ని రోజుల కిందటే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి

## హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైనం

## పవనన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేశ్

(హైదరాబాద్, బ్యూరో)

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం పరామర్శించారు. ఇటీవల ముంబయిలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా "పవనన్న త్వరగా కోలుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. భుజానికి అయిన గాయం, జరిగిన శస్త్రచికిత్స వివరాలను అడిగారు. వైద్యుల సూచనల మేరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తన పరామర్శ అనంతరం లోకేశ్ మాట్లాడుతూ "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ని పరామర్శించాను. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. వైద్యుల సూచనలు పాటిస్తూ వీలైనంత మేర విశ్రాంతి తీసుకోవాలని సూచించాను" అని తెలిపారు. గతంలో భుజానికి గాయం కావడంతో పవన్ కల్యాణ్ కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆయన హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు.

# 'విక్రమ్-1' విజయవంతంపై ప్రధాని మోడీ హర్షం

## స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికి ఫోన్‌లో అభినందనలు

## ఇంజనీర్ల కృషిని ప్రశంసిస్తూ..తనను కలవాలని సందేశం

తీసుకెళ్లాలి' అని స్కైరూట్ టీమ్‌ను ప్రోత్స హించారు. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం త్వరలో తనను కలవాలని ఫోన్ ద్వారా ఆహ్వానించారు. అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఈ ప్రయోగం ప్రపంచానికి చాటి చెప్పిందని మోదీ అభిప్రాయపడ్డారు. 'అంత రిక్ష రంగంలోనూ భారత్ ఆత్మనిర్భర్‌గా ఎదగగలదని మీరు ప్రపంచానికి నిరూపించారు' అని ప్రధాని కొనియాడారు. 'విక్రమ్-1'లో తన 'వందేమాతరం' సందేశంతో కూడిన కార్డును కూడా పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శుభాకాంక్షలు సహా ఆ సందేశం కూడా అంతరిక్షంలోకి చేరడం గర్వకారణమన్నారు. 'ఈ ప్రయోగం ద్వారా 'వందేమాతరం' సందేశం మరింత ఉన్నత స్థాయికి చేరి అంతరిక్షంలోనూ మార్మోగింది' అని మోదీ వ్యాఖ్యానించారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిర్ణీత సమయం కంటే 35 నిమిషాలు ఆలస్యంగా ప్రయోగం చేపట్టినప్పటికీ.. అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేయడంతో భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

# సంపాదకీయం

## కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్దరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేప్టి అథారిటి చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷-రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది. ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో బైక్ దొంగల అంతర్-జిల్లా ముఠా గుట్టురట్టు






(ప్రజా సీమ)

నాగర్‌కర్నూల్--బిజినేపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్ విజయవం తం.నిం దితుల నుంచి మొత్తం 52 మోటార్ సైకిళ్లు స్వాధీనం. వాహన తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని బైక్‌తో వచ్చిన నింది తులు అరెస్ట్. జోంగం యాదయ్య, కృష్ణ రాజు అలియాస్ శివకు మార్, చరణ్ కుమార్ అలియాస్ శరత్ అరెస్ట్ ప్రధాన సూత్రధారి సంతోష్ నాయక్ ప్రస్తుతం మహబూబ్‌నగర్ జైలు లో ఉన్నట్లు వెల్లడి పల్సర్, షైన్, యూని కార్న్ తదితర ఖరీదైన బైకులను లక్ష్యం గా చేసుకున్న ముఠా. మహబూ బ్‌నగర్ నుంచి 20, సైబరాబాద్ నుంచి 14 బైకులు రికవరీ. హైదరాబాద్ నుంచి 4, వనపర్తి నుంచి 3, యాదాద్రి నుంచి 3 బైకులు స్వాధీనం నాగర్‌కర్నూల్, బిజినే పల్లి పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి కూ డా దొంగిలించిన బైకుల రికవరీ మంగా నూర్ గ్రామంలోనే 36 దొంగ బైకులు విక్రయించినట్లు గుర్తింపు తక్కువ ధరలకు గ్రామాల్లో దొంగ బైకుల విక్ర యం కొనుగోలుదారుల వివరాలు సేకరి ంచిన పోలీసులు దొంగ బైకులు కొనుగో లు చేసిన వారిపైనా కేసులు నమోదు చేయనున్న పోలీసులు. దొంగిలించిన వాహనాలను కొనడం, అమ్మడం కూడా చట్టరీత్యా నేరమే: ఎస్పీ. వాహనం చోరీ అయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచన. కేసును ఛేదించిన నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ లు గోవర్ధన్, బిజినాపల్లి ఎస్సై శంషు ద్దీన్, భీముడు, వెంకటేష్ , ప్రవీ ణ్,ర మేష్ పాటు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ

**--2026 ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి**

**రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ హరి చందన**

**ఐదు జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ పురోగతిపై సమీక్ష**

(ప్రజా సీమ)

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ--2026 (Special Intensive Revisi on--2026) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శ కంగా, నిష్పాక్షికంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, తెలంగాణ రాష్ట్ర స్కిల్, హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ (SHAKTI) శాఖ కార్యదర్శి శ్రీమతి హరి చందన దాసరి, అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై శనివారం జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, స్వీకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై అధికారు లతో సమగ్రంగా చర్చించి పలు సూచన లు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శ కంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయా లని సూచించారు. భారత ఎన్నికల సం ఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలప ట్టికను కచ్చితంగా పాటిస్తూ కార్యక్ర మాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ పై ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు ఎందుకు దరఖాస్తు సమర్పించాలి, ఎప్పు డు, ఎక్కడ, ఎలా సమర్పించాలి, అవసర మైన పత్రాలు ఏమిటి, తరచుగా అడిగే ప్రశ్నలకు (FAQ) సమాధానాలు వంటి సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. శాశ్వతంగా నివాస ం మారిన వారు, వలస వెళ్లిన వారు, ఓటరు జాబితాలో మార్పులు చేయిం చుకోవాల్సిన వారు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్ర తినిధులు, మీడియా ప్రతినిధులతో నిరం తరం సమన్వయం కొనసాగిస్తూ, ఎన్నిక ల ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచా రం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసి




యేషన్లు (=WAS), గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి, ఒక్క అర్హుడైన ఓట రు కూడా నమోదు కాకుండా మిగిలిపో కుండా చూడాలని పేర్కొన్నా రు. జిల్లా అధికారులు ప్రతిరోజూ కార్యక్ర మ పురోగతిని పోలింగ్ కేంద్రాల వారీగా విశ్లేషిస్తూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించా రు. రాష్ట్ర స్థాయి నుంచి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు .అదేవిధంగా రాజకీయ పార్టీల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యా దులను సకాలంలో పరిశీలించి పరిష్కరి ంచాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచిం చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో సర్ ప్రక్రియను పవర్ పాయిం ట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమా న్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. జిల్లాలో ఎన్యూమరే షన్ ఫారాలు పంపిణీ ప్రక్రి య పూర్తి అయిందని, డిజిటలై జేషన్ 72 శాతం పూర్తి చేసినట్లు తెలిపా రు. మిగిలిన డిజిలైజేన్ ప్రక్రియ సకాలం లో పూర్తి చేయుటకు చర్యలు తీకుంటా మని స్పష్టం చేశారు. పర్యవేక్షణకు. నియోజక వర్గ స్థాయిలో ఆర్డిఓ, మండల స్థాయిలో తహసీల్దార్లు, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్న ట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐదు జిల్లాల కలెక్టర్ లు, అదనపు కలెక్టర్ లు పాల్గొన్నారు..

# నాగర్‌కర్నూల్ లో నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన.

జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్. అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవో అర్చనతో కలిసి స్థలాన్ని సందర్శించిన కలెక్టర్. భూమి విస్తీర్ణం, సరిహద్దులు, రహదారి అనుసంధానం, ప్రజలకు రాకపోకల సౌలభ్యంపై సమీక్ష. భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చ. స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని నాగర్‌కర్నూల్ తహసిల్దార్‌కు ఆదేశం. సాంకేతిక అనుమతులు, భూమి రికార్డులు, పరిపాలనా ప్రక్రియలు జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచన.

ఆధునిక సౌకర్యాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మించాలని కలెక్టర్ ఆదేశం.

ప్రత్యేక భవనం ఏర్పాటుతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగవంతం, పారదర్శకంగా అందనున్నట్లు కలెక్టర్ వెల్లడి.

ప్రజలకు ఒకే చోట అన్ని రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు.



# పదిరక్షణ సూత్రాలను విద్యార్థినీ,విద్యార్థులు తెలుసుకోవాలి

- అభయ భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి సూచనలు

- బ్రిలియంట్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ)**

అభయ ఫౌండేషన్ వారి అభయ భవిత కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి.అందులో భాగంగా శనివారం బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు దాదాపు 800 మంది విద్యార్థినీ,విద్యార్థులకు స్వీయ రక్షణ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన అభయ భవిత సర్టిఫైడ్ ట్రైనర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ అభయ భవిత పదిసూత్రాలను జిల్లాలోని ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా నీరుగట్టువారిపల్లిలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు సేఫ్టీ గురించి అవగాహన కల్పించామన్నారు.ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,అపరిచిత వ్యక్తుల నుంచి స్వీయ రక్షణ,నిర్భయంగా ఉండడం,సేఫ్టీ టూల్స్ కలిగి ఉండటం,ఏదేని విపత్కర పరిస్థితుల్లో ప్రతిఘటించటం,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు మొదలగు పిల్లల సామాజిక రక్షణ అంశాల మీద 45 నిమిషాలపాటు అవగాహన కల్పించామన్నారు.శ్రీ అభయ బాలచంద్ర గురూజీ విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 10 రక్షణ సూత్రాలను అభయ ఫౌండేషన్ ద్వారా దేశంలోని విద్యార్థిని,విద్యార్థులందరికీ చేరవేయాలనే దృఢ సంకల్పంతో ఈ అభయ భవిత కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 800 మంది విద్యార్థులు,కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మొరుంపల్లి రజిని,30 మంది అభయ భవిత సభ్యులు పాల్గొన్నారు.






# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

- విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బ్రహ్మచారి సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత స్థాయిలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బ్రహ్మచారి తెలిపారు.ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణం,కళాశాల ఆవరణ,తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను విద్యార్థులు,అధ్యాపకులు కలిసి శుభ్రం చేశారు.అలాగే ప్రతి విభాగంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి,వాటిని పునర్వినియోగం,పునర్వినియోగ ప్రక్రియ కోసం పంపించేలా చర్యలు చేపట్టారు.ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కూడా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బ్రహ్మచారి మాట్లాడుతూ స్వచ్ఛతే సేవ అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాల సాధనలో విద్యార్థులు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుసుమప్రియ,మోహనవల్లి,లలిత భాయి,సుబ్బరాయుడు,రాజశేఖర్, సులోచన,లీలా,శ్రీదేవి,స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ఓ బృహత్తర కార్యక్రమం

- డ్వామా పీడీ వెంకటరత్నం స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ వెంకటరత్నం హాజరుకాగా ఎంపిడిఓ తాజ్ మస్రూర్,డిప్యూటీ ఎంపీడీఓ భారతి,స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామపంచాయతీలో సాసా ప్రోగ్రామ్,స్వచ్ఛ రథము,అంగన్వాడీ కేంద్రం విసిట్,మండల ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పిడి వెంకటరత్నం మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు,అధికారులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.




# ఏసీఈఎం లీడర్స్ కాన్‌క్లేవ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు






- కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఏసిఈఎం లీడర్స్ కాంక్లేవ్ ఫర్ స్టూడెంట్ సక్సెస్ కార్యక్రమాన్ని శనివారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు .విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సహకారం,నిర్ణయాత్మకత,వ్యక్తిత్వ వికాసం మరియు భవిష్యత్ వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల,డీన్ అకాడమిక్స్ డీన్ ఐక్యూఏసీ విభాగాధిపతులు ఆర్ అండ్ డి సెల్,ప్లేస్‌మెంట్ సెల్, క్వాంటం అండ్ ఇంగ్లీష్ క్లబ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.నాయకత్వం అనేది కేవలం ఒక పదవి కాదని,సమాజంపై సానుకూల ప్రభావం చూపే బాధ్యతతో కూడిన లక్షణమని వారు పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వం ,క్రమశిక్షణ, సేవాభావం మరియు నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా లీడర్‌షిప్ సెషన్లు,ఇంటరాక్టివ్ చర్చలు,గ్రూప్ యాక్టివిటీలు మరియు ప్రేరణాత్మక ప్రసంగాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడంతోపాటు నాయకత్వ నైపుణ్యాలపై విలువైన అవగాహనను పొందారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం. నాగమల్లా రెడ్డి లీడ్ టుడే - ఇన్స్పైర్ టుమారో అనే సందేశంతో విద్యార్థులు సమాజానికి ఆదర్శ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎస్ విభాగ అధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి మార్గదర్శకత్వం వహించగా,కో-ఆర్డినేటర్లు కె.ఈశ్వర రెడ్డి మరియు వై.అరుణ్ కుమార్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 18వ ఇషా గ్రామోత్సవాలు






- ముఖ్య అతిథులుగా హాజరైన యోగితా ప్రసాద్,డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె (ప్రజా సీమ)**


: అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె సమీపంలో గల కొత్తవారిపల్లె వద్ద ఉన్న ప్రకృతి వనంలో 18వ ఇషా గ్రామోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా జరిగిన వాలీబాల్ పోటీలలో జిల్లావ్యాప్తంగా సుమారు 30 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.ఈ కార్యక్రమానికి ప్రకృతి వనం వ్యవస్థాపకులు యోగితా ప్రసాద్,విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇషా గ్రామోత్సవాలు గ్రామీణ భారతదేశంలోని క్రీడా స్ఫూర్తిని,సామాజిక ఐక్యతను,గ్రామీణ సంస్కృతి వైభవాన్ని పరిరక్షించి ప్రోత్సహించే విశిష్ట వేదిక అని పేర్కొన్నారు.గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ,ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించేందుకు, గ్రామాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయడంలో ఇషా గ్రామోత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం,జట్టు భావనను పెంపొందిస్తాయని,గ్రామీణ యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరగాలంటే క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడాకారులకు అతిథులు శుభాకాంక్షలు తెలియజేస్తూ,క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్,ఐశ్వర్య,కిషోర్,హర్షిత,ఆదీప్,అశోక్, దామోదర్,క్రీడాకారులు,గ్రామపెద్దలు,యువత,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు









**టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ మోహన్ రెడ్డి**

**సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు**

**శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్**

**సిద్ధవటం (ప్రజా సీమ )**

బద్వేల్ నియోజకవర్గం నూతనంగా నియమితులైన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డిని శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారం మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్, దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్, బద్వేల్ నియోజకవర్గం ఇన్చార్జిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి స్వీటు అందడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచురి సూర్యనారాయణ రెడ్డి కి రావడం ఎంతో సంతోషకరమని ఆయన మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దారపునేని రాఘవేంద్ర నాయుడు( రాఖీ ), తుర ప్రతాప్ నాయుడు, నాగమ్ నరసింహారెడ్డి, సుకూర్, తదితరులు పాల్గొన్నారు

ప్రజాసీమ

# హక్కులపై ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వం కేసులు పెట్టి వేదిస్తోంది.






## రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర హక్కుతో అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమా

### వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు.

**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జగనన్న 2.0 యాప్ కు చెందిన పోస్టర్ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు. ఈ మేరకు కార్యకర్తల చరవాణిలలో జగన్ 2.0 యాప్ ను ఇన్స్టాల్ చేయించడమే కాకుండా ఎలా ఉపయోగించాలో వారికి తెలియజేశారు తదనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగం ప్రజలకు కల్పించిన వాక్ స్వాతంత్రాన్ని హరించి వేస్తుందన్నారు సూపర్ సిక్స్ మహిళల హక్కులు ఏ సమస్యలపై ప్రశ్నించిన వెంటనే కేసులు బనాయించి కక్షపూరితంగా వైసిపి నాయకులను కార్యకర్తలను వేధిస్తోందన్నారు ముఖ్యంగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాను టార్గెట్ చేసి వైఎస్ఆర్సిపి అధికారిక ఖాతాలను తొలగించడం వైఎస్ఆర్సిపి కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి తెలియజేయడానికి ప్రశ్నించడానికి "జగనన్న 2.0" యాప్ రూపొందించి ప్రతి కార్యకర్త తమ తమ అభ్యంతరాలు తెలియజేస్తూ, ఎక్కడైనా ఏమైనా సమస్యలు జరిగితే కార్యకర్తలను ఇబ్బంది పెట్టి అక్రమ కేసులు బనాయిస్తే ఈ మేరకు అలాంటి వివరాలను యాప్లో , పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు యాప్ లో లైవ్ ద్వారా చూడడం, వంటి, మరెన్నో కార్యక్రమాలు యాప్ ద్వారా ఉపయోగపడుతుందని కొరుముట్ల శ్రీనివాసులు తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామ రాజు, ఎంపీటీసీలు జనార్ధన్ రాజు, బండారు మల్లికార్జున, రౌఫ్,పుష్పలత, ఆంజనేయులు, మాజీ సర్పంచులు, బుడిగి శివయ్య, ప్రభాకర్,మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, మైనార్టీ నాయకులు, ముజీబ్, కరిముల్లా, మస్తాన్, కంపరాజు నాగేంద్ర రాజు,ఎక్స్ ఎంపీటీసీ బత్తిన ఆనందయ్య యాదవ్,దాడిశెట్టి సిద్దు రాయల్, రత్తయ్య, సోషల్ మీడియా సభ్యులు, లక్కీరెడ్డి రాజారెడ్డి, మనోహర యాదవ్, విజయ్, తదితరులు భారీగా పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన రిత్వికా రెడ్డి

### - జాతీయ స్థాయిలో 1311వ ర్యాంకు కైవసం

### - కార్డియాలజిస్టుగా సేవలందించడమే లక్ష్యమని వెల్లడ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే విజయం వరిస్తుందని మదనపల్లెకు చెందిన ఎస్.రిత్వికా రెడ్డి నిరూపించింది.దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వైద్య ప్రవేశ పరీక్ష నీట్-2026 ఫలితాలలో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచింది.మొత్తం 720 మార్కులకు గాను 652 మార్కులు సాధించి,ఆలింఇండియా స్థాయిలో 1311వ ర్యాంకు కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో సాధించిన ఈ ఘనతతో మదనపల్లె ప్రాంతానికి మరోసారి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.రిత్విక ప్రముఖ విద్యావేత్త,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ఎల్.సునీత దంపతుల కుమార్తె. విజయవాడలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆమె 1000 మార్కులకుగాను 990 మార్కులు సాధించి అప్పట్లోనే తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా రిత్వికా రెడ్డి మాట్లాడుతూ వైద్యురాలిగా ఎదగాలనే బలమైన సంకల్పంతో నీట్ పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధమయ్యానని తెలిపింది.ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదవడం,మాక్ టెస్టులు రాయడం,నిరంతరం పునశ్చరణ (రివిజన్) చేయడం,సమయాన్ని సమర్ధంగా వినియోగించుకోవడమే తన విజయానికి బలమైన పునాది అని పేర్కొంది.నా తల్లిదండ్రుల ప్రోత్సాహం,నాపై వారు ఉంచిన నమ్మకం,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి.నిరంతర ఏకాగ్రత,క్రమశిక్షణతో కూడిన కృషి వల్లే ఈ ర్యాంకు సాధించగలిగానని తెలిపింది.ప్రతి విద్యార్థి తనపై తాను నమ్మకం ఉంచుకుని శ్రమిస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందన్నారు.భవిష్యత్తులో కార్డియాలజిస్టుగా ఎదిగి,గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి,సమాజానికి ఉపయోగపడే వైద్యురాలిగా గుర్తింపు పొందడమే నా జీవిత లక్ష్యమని రిత్విక ఆకాంక్షించింది.జాతీయ స్థాయిలో మదనపల్లె విద్యార్థిని ప్రతిభ చాటడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.రిత్విక సాధించిన విజయంపై ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ పీడీ,దివ్యభారతి బుక్ సెంటర్ నిర్వాహకులు ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు.మదనపల్లెకు చెందిన విద్యార్థిని జాతీయ స్థాయిలో ఇంతటి ఘనత సాధించడం ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.రిత్వికకు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,ఉపాధ్యాయులు, విద్యావేత్తల నుంచి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# వీఎల్ఎస్ఐ,ఐసీ డిజైన్,సిటీలపై మిట్స్ వర్శిటీలో అలుమ్ని కనెక్ట్

### - హాజరైన పూర్వవిద్యార్థి,శాస్త్రవేత్త దండూరి కోటిరెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ – మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో అలుమ్ని వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ వీఎల్ఎస్ఐ,ఐసీ డిజైన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ : కెరీర్ ఆపర్చునిటీస్ ఫర్ ఈసీఈ స్టూడెంట్స్ అనే అంశంపై అలుమ్ని కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ రీసెర్చ్ (సమీర్) సంస్థలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న మిట్స్ పూర్వ విద్యార్థి దండూరి కోటి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వీఎల్ఎస్ఐ సెమీకండక్టర్ టెక్నాలజీ,ఐసీ డిజైన్,ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఆధునిక కమ్యూనికేషన్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ రంగాల్లో విద్యార్థులకు పరిశోధన,చిప్ డిజైన్,టెస్టింగ్,టెలికమ్యూనికేషన్స్,రక్షణ,అంతరిక్ష మరియు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు.విద్యార్థులు ప్రాథమిక ఎలక్ట్రానిక్స్ అంశాలతోపాటు డిజిటల్ డిజైన్,అనలాగ్ సర్క్యూట్స్,ప్రోగ్రామింగ్,ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీలపై పట్టు సాధించాలని సూచించారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు ప్రాజెక్టులు,ఇంటర్న్‌షిప్‌లు,పరిశోధనా కార్యక్రమాలు మరియు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.లక్ష్యాన్ని ముందుగానే నిర్ణయించుకొని నిరంతర అభ్యాసం,క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నతమైన కెరీర్‌ను నిర్మించుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ సి.గౌరే,ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ మానవాలన్ గుణశేఖరన్,సివిల్ విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్ నటేశన్,మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్,అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేత,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మదనపల్లె మునిసిపాలిటీకి ఆపరేషన్ క్లీన్ స్వీప్ ఉత్తమ సేవాపథకం

### - సీఎం చేతుల మీదుగా అందుకున్న మున్సిపల్ కమిషనర్ ప్రమీల

**మదనపల్లె (ప్రజా సీమ)**

: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ పథకం విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో శనివారం విజయవాడలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల అవార్డును అందుకున్నారు.2025 మే 23 నుంచి నెల రోజులుపాటు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలలలో 9 మున్సిపాలిటీలు అవార్డులకు ఎంపికయ్యాయి.అందులో మదనపల్లె మున్సిపాలిటీ తరపున కమిషనర్ ప్రమీల షీల్డ్ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అందుకున్నారు.మున్సిపాలిటీకి అవార్డు రావడంతో కమిషనర్ ప్రమీలకు పలువురు మహిళా సంఘాలు,మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.




# ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన విద్యార్థిని తేజస్విని

**సిద్ధవటం (ప్రజా సీమ)**



నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన విద్యార్థి తేజస్విని ఆల్ ఇండియా ర్యాంక్ నీట్ 10111, 2026 లో ప్రతిభ సాధించడంతో విద్యార్థి కుటుంబంలో ఆనంద మై పోయారు సిద్ధవటం మండలంలోని మంగళవాండ్లపల్లె గ్రామంలో ఓ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన విద్యార్థి తేజస్విని బెంగళూరు సిటీ లోని నారాయణ విద్యాసంస్థల్లో నీట్ 2026 అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఆల్ ఇండియా ర్యాంక్10111 విజయం సాధించింది ఈ సందర్భంగా మంగళవాండ్ల పల్లెలో ని తన నివాసంలో శనివారం విద్యార్థిని తల్లి సువర్ణ మాట్లాడుతూ మా భర్త సుధాకర్ గత ఏడాది గుండె నొప్పితో మృతి చెందాడని పొలం పనులు చేసుకుంటూ జీవనం కొన సాగిస్తున్నామని మా కుమార్తె తేజస్విని భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్నతమైన స్థానానికి పెళ్ళేంతవరకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబీకులు పాల్గొన్నారు



# డ్రిప్ పరికరాలతో వ్యవసాయం మరింత సులభతరం

### - జిల్లా సూక్ష్మ నీటిసాగు అధికారిణి లక్ష్మిప్రసన్న

**మదనపల్లె (ప్రజా సీమ) :**



డ్రిప్ పరికరాల నిర్వహణతో దీర్ఘకాల ప్రయోజనాలు సమకూరుతాయని జిల్లా సూక్ష్మ నీటిసాగు అధికారిణి లక్ష్మిప్రసన్న తెలిపారు.మదనపల్లి మండలం,వేంపల్లి గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ ఇన్‌స్టాల్ చేసుకున్న స్థానిక రైతు పొలంలో శనివారం విక్రయానంతర సేవలు,నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారిణి (డిఎంఐఓ) లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు పరిసర ప్రాంతాల నుండి 25 మంది ప్రగతిశీల రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న మైక్రో ఇరిగేషన్ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకుని,వాటిని సరైన పద్ధతిలో నిర్వహించుకోవాలని సూచించారు.డ్రిప్ సిస్టమ్‌లో ఫిల్టర్లను వారానికి ఒకటి లేదా రెండుసార్లు శుభ్రం చేసుకోవాలన్నారు.దీనివల్ల డ్రిప్ పైపులలో బ్లాకేజీలు ఏర్పడకుండా పైపుల మన్నిక పెరిగి,దీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు.సమర్థవంతమైన నిర్వహణ ద్వారా ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని,పంట దిగుబడిని పెంచుకోవచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మనీటి సాగును మరింత విస్తృతం చేయడానికి జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 7,200 డ్రిప్ ఇరిగేషన్లకు సాంకేతికతను జోడిస్తూ 3,60హెక్టార్లలో ఆటోమేషన్ విధానాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.5 ఎకరాలలోపు విస్తీర్ణం కలిగిన ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రభుత్వం 100 శాతం పూర్తి రాయితీ అందిస్తోందని,కేవలం 2.5శాతం జీఎస్టీ మాత్రమే చెల్లించాలన్నారు.10 ఎకరాలలోపు భూమి కలిగిన అన్ని వర్గాల రైతులకు 90 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు.స్మార్ట్ ఆటోమేషన్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకునే 5 ఎకరాలలోపు రైతులకు 55 శాతం రాయితీ లభిస్తుందని,అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన రైతులకు 45 శాతం అందుబాటులో ఉందన్నారు.అర్హులైన రైతులందరూ తమ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలలో భూమిపత్రాలతో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఐడిసి ప్రతినిధి హరినారాయణ,ఫీల్డ్ కో-ఆర్డినేటర్ మల్లిఖార్జున,వ్యవసాయ,ఉద్యానవన శాఖ సిబ్బంది,పలువురు రైతులు పాల్గొన్నారు.

# 20 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ

## ఆలయ ట్రస్ట్ అధినేత సామా బాబు

సిద్ధవటం( ప్రజా సీమ)



కడప చెన్నై జాతీయ రహదారి కనుమలో పల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి, సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంల శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి 20 అడుగుల విగ్రహ ఆవిష్కరణ చేశారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి సమీపాన వెలిసిన నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం 20 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వైబోవహితంగా జరిగింది వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు సమకూర్చారు ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ అధినేత సోమా బాబు శనివారం మాట్లాడుతూ కడప నగరానికి చెందిన బావనపల్లి మధుసూదన్ (ఎన్నారై) 5 లక్షల రూ వ్యవధితో 20 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం సమకూర్చి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు మధుసూదన్ (ఎన్నారై) మాట్లాడుతూ మా తండ్రి కీర్తిశేషులు శివయ్య జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అందుబాటులోకి 20 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు స్వామివారికి పంచామృత అభిషేకాలు ఆకు పూజ గణపతి పూజ వంటి విశేషమైన పూజలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చైతన్య శర్మ భావనపల్లి జ్యోతి, జశ్విత, తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# రాష్ట్ర ఉద్యానవన రాజధానిగా మదనపల్లెని ప్రకటించాలి

## - బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ) :

చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లె ప్రాంతాన్ని "ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ క్యాపిటల్ "గా ప్రకటించాలని కోరుతూ బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.మదనపల్లె లో లభ్యతలో ఉన్న అధిక ఉత్పాదకతను దృష్టిలో ఉంచుకుని,ఈ ప్రాంతాన్ని ఉద్యానవన రాజధానిగా అభివృద్ధి చేయాలని బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లెను రాష్ట్ర ఉద్యానవన రాజధానిగా ప్రకటించి,ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని,రైతుల ప్రయోజనం కోసం మెగా కోల్డ్ స్టోరేజ్ పార్క్ మరియు అగ్రో-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ?ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి,పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,?అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎగుమతి హబ్ మరియు హార్టికల్చర్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఇక్కడ స్థాపించాలన్నారు.?ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకుని,రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పునీత్ కుమార్ కోరారు.ఉద్యానవన శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసే కార్యక్రమంలో బీవైఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా ఘట్టమనేని జయకృష్ణ జన్మదినవేడుకలు

నరసరావుపేట ప్రజా సీమ:

స్థానిక లూథరన్ అంధుల పాఠశాలలో సూపర్ స్టార్ కృష్ణ మనవడు హీరో రమేష్ బాబు కుమారుడు అయిన ఘట్టమనేని జయకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఘట్టమనేని జయకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అంధుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కేక్ ముక్కలతో పాటుగా బిస్కెట్ ప్యాకెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఫారూఖ్ బాబు మాట్లాడుతూ హీరో జయకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఇలా పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల మధ్య జరుపుకోవటం చాల ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే ఈనెల 30వ తేదీన ఘట్టమనేని జయకృష్ణ నటించిన మొదటి చిత్రం "శ్రీనివాస మంగాపురం" చిత్రాన్ని ప్రేక్షకులు, సినీ అభిమానులు మరియు సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభి మానులు అందరూ ఆదరించి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు నబీ బాజీ, చిన్ని కృష్ణ, అబ్దుల్ సలామ్, నాగేశ్వరరావు, షశీషేర్ఆలీ, థామస్ , కోటేశ్వరరావు, షణ్ముఖసాయి, సుభాని, మీరావలి మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆంధ్రా హాస్పిటల్స్, మహేష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నరసరావుపేట , ప్రజా సీమ :

స్థానిక పల్నాడు రోడ్ లో గల శ్రీత్రికోటేశ్వర స్కాన్ సెంటర్ నందు ముందుగా ప్రకటించిన విధంగా మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ లింగస్వామి పర్యవేక్షణలో విజయ వంతం అయింది.సమయం తక్కువగా ఉన్నప్పటికీ సుమారు 20 మంది చిన్నపిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగస్వామి మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలు చిన్న పిల్లల తల్లి తండ్రులు ఎవరు డబ్బుల గురించి ఆలోచించకుండా వారి పిల్లలను ఇలా వైద్యశిబిరం ఏర్పాటు చేసినప్పుడు తీసుకొని వస్తే వాళ్లను పరీక్షించి అవసరమైన వారికి హీరోమహేష్ బాబు గారి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా గుండె ఆపరేషన్లు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా పల్నాడుజిల్లా నరసారావుపేట టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ లింగస్వామి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభిమానులు నబీబాజీ, చిన్ని కృష్ణ, అబ్దుల్ సలామ్, నాగేశ్వరరావు, షశీషిర్అలీ, థామస్, కోటేశ్వరరావు, షణ్ముఖసాయి, సుభాని, మీరావలి మరియు ఆంధ్రా హాస్పిటల్స్ పి ఆర్ ఓ అజయ్ మరియు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో: నల్లారి రియాజ్

## - వెలుగు ఏపీఎంపై ఆరోపణలు రుజువు చేయాలని సవాల్

## - వ్యక్తిగత సమస్యలకు టీడీపీని వాడుకోవద్దని హెచ్చరిక

పీలేరు ప్రజసీమ :



పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లారి రియాజ్ తెలుగుదేశం పార్టీ దళిత సంఘం నాయకుడు సుభాష్ పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సుభాష్ కుటుంబ సభ్యులు డ్వాక్రా సంఘం ద్వారా తీసుకున్న రుణాన్ని గడువులోగా చెల్లించకపోవడంతో సంబంధిత అధికారులు విధి నిర్వహణలో భాగంగా చర్యలు చేపట్టారని తెలిపారు. దీనిని మళ్లించేందుకు పీలేరు వెలుగు ఏపీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం సరికాదన్నారు.వెలుగు ఏపీఎంపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే విచారణకు సిద్ధంగా ఉండాలని, వాటిని బహిరంగంగా రుజువు చేయాలని సుభాష్‌కు సవాల్ విసిరారు. గతంలో కూడా వ్యక్తిగత పనుల కోసం తెలుగుదేశం పార్టీ పేరును ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, బ్లాక్‌మెయిల్ రాజకీయాలను పార్టీ హైకమాండ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. వ్యక్తిగత సమస్యలకు పార్టీని వేదికగా ఉపయోగించడం మానుకోవాలని, ఇలాంటి చర్యలు పునరావృతమైతే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా కోరుతామని నల్లారి రియాజ్ హెచ్చరించారు.

# వెలుగు సంస్థలో వేడుకగా రెడ్డిశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## - చిన్నారులు,వృద్ధులకు పండ్లు,స్నాక్స్ పంపిణీ

మదనపల్లె (ప్రజా సీమ) :

అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు బహుజన యువసేన (బీవైఎస్) వ్యవస్థాపకులు పునీత్ కుమార్ సహోదరుడు రెడ్డిశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం చిన్నారులు,వృద్ధ మహిళల సమక్షంలో సతీసమేతంగా అట్టహాసంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా రెడ్డిశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి,చిన్నారులకు,వృద్ధ మహిళలకు పండ్లు,ఫలహారాలు పంచిపెట్టారు.మదనపల్లె పట్టణంలో ఎన్నో సమస్యలపై పోరాడుతూ యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్న పునీత్ కుమార్ (బీవైఎస్)ను ప్రశంసిస్తూ వారి సహోదరుడు రెడ్డి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇలా వెలుగు సంస్థలో అందరి నడుమ జరుపుకోవడం చాల అభినందనీయమని వెలుగు సెక్రెట్రరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి కొనియాడారు.రెడ్డి శేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ప్రజాసేవక పునరంకితం కావాలని ఆకాంక్షించారు.వెలుగు సిబ్బంది రెడ్డి శేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి,మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమం నందు వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్ధ మహిళలు పాల్గొన్నారు.





# మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

## - పెద్దమండ్యం టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ స్పష్టం

## - ముసలికుంట హరిజనవాడకు తీరిన నీటికష్టాలు

పెద్దమండ్యం (ప్రజా సీమ) :

మండలంలో తాగినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ పేర్కొన్నారు.రూ.12 లక్షల జెడ్.పి నిధులతో ముసలికుంట పంచాయతీ ఎస్సీ,ఎస్టీ కాలనీలకు నూతనంగా డ్రిల్లింగ్ చేసిన బోరు,పైపులైను ఏర్పాటు చేసి శనివారం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ నెలన్నర క్రితం వైసిపి నేతలు నీళ్ల కోసం మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ప్రచారం చేశారని,దీనిపై సత్వరమే స్పందించి జెడ్.పి సీఈఓ,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఈల సహకారంతో నూతనంగా బోర్ డ్రిల్ చేయడంతో పుష్కలంగా నీరు పడ్డాయని,పైప్ లైన్ మోటర్ ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు.మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఆలుపెరగని కృషి చేస్తున్నామని,ప్రభుత్వ సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.దీనిపై హరిజనవాడ మహిళలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటితో అనేక ఇబ్బందులు పడుతున్నామని,తమ నీటి కష్టాలను టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణకు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.





# ఖరీఫ్ 2026-27 సంవత్సరానికి దిగుబడి ఆధారిత భీమా పథకం

## మండల వ్యవసాయ అధికారి పి సందీప్.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

పీఎంఫ్ బి వై క్రింద వరి, పునర్వ్యస్తీకరించబడిన వాతావరణ ఆధారిత భీమా పథకం( ఆర్ బిసిస్ ) క్రింద వేరుశనగ మరియు అరటి పంటలు ఎంపిక చేయబడినవి. వరి పంటకు వేరుశనగ పంటకు , అరటి పంటకు మండలాన్ని భీమా యూనిట్ గా పరిగణిస్తారని రైల్వే కోడూరు మండల వ్యవసాయ అధికారి పండుగొల సందీప్ ఒక మీడియా ప్రకటనలో తెలియజేశారు.రైతులు కట్టవలసిన ప్రీమియం ఎకరాకి వివరాలు మరియు చివరి తేదీ:1.వరి ఎకరానికి. రైతు కట్టవలసిన ప్రీమియం సొమ్ము రూ.840/- 2.వేరుశనగ పంట కి ఎకరానికి. రైతు కట్టవలసిన ప్రీమియం సొమ్ము రూ.560/- 3.అరటి పంట బీమా ఎకరానికి. రైతు కట్టవలసిన ప్రీమియం సొమ్ము రూ.3025/- రైతులు ప్రీమియం చెల్లించవలసిన చివరి తేదీలు : వరి పంటకు15-08-2026, వేరుశనగ మరియు అరటి పంటకు 24-07-2026, .లిబ్యాంకు నందు, ఏప్రిల్ -2026 మాసం నుండి పంట రుణాలు తీసుకున్న రైతులకు పంటకు ఇచ్చిన రుణం నుండి ప్రీమియం సొమ్మును భీమా కొరకు బ్యాంకు వారే జమచేయుదురు. పంట భీమా వద్దు అనుకున్న రైతులు ఒక అప్లికేషన్ లో బ్యాంక్ వారికి చివరి తేదీకి వారం ముందే సమర్పించవలెను. తరువాత బ్యాంకు వారు ప్రీమియం సొమ్మును అమలు చేయు కంపెనీకి జమచేయుదురు.లిపంట రుణం తీసుకోనటువంటి రైతులు, కామన్ సర్వీస్ సెంటర్(జూజ) ద్వారా లేదా స్వయంగా చీజఖ్రా పోర్టల్ నందు నమోదు చేసుకోగలరు. దీనికి కావలసిన పత్రాలు: 1 రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా ఉండాలి 2.ఆధార్ కార్డ్ 3. పట్టాదారు పాసు పుస్తకం 4. కౌలు రైతులు ఐతే సి.సి.ఆర్.సి. పత్రం 5. రైతు స్వీయ ధ్రువీకరణ పత్రం 6. మొబైల్ నెంబర్ 7.రైతు యొక్క సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ కాపీ.పై వివరాలు గమనించి, రైతులు త్వరగా పంట భీమా కొరకు గడువు లోపల నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై ప్రజల్లో సందేహాలు

- కృత్రిమ నీటి కొరత సృష్టించి దోపిడీకి తెర లేపారా
- జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు విచారణ జరపాలి
- మదనపల్లె వైకాపా సమన్వయకర్త అహమ్మద్ ఆరోపణలు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలనే కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని,క్రాష్ పోగ్రాం నిర్వహించకనే ట్యాంకర్ల ఏర్పాటుకు ముందుకు రావడం వెనుక అక్షయపాత్రను మళ్ళీ తెరపైకి తీశారని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు.శనివారం అవెన్యూ రోడ్డులోని వైయస్సార్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నీటి సమస్య,పారిశుధ్యం,వీధి దీపాల ఏర్పాటులో కూటమి పాలన వైఫల్యాలను ఎండగట్టారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ నీటి కొరత సృష్టించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పేరుతో దండు కోవడానికి తెరలేపారని విమర్శలు చేశారు.కరువు ఛాయలు అలుముకున్నాయని,ఈ సమయంలో క్రాష్ పోగ్రాం నిర్వహించిన దాఖలు లేవన్నారు.ముఖ్యంగా బోరు బావులలో నీరు అడుగంటి పోయినప్పుడు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖా వారు క్రాష్ పోగ్రాం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.బోర్లలో నీటిని గుర్తించడానికి చెకింగ్,డిపినింగ్,మోటార్ కెపాసిటి తదితర అంశాలు ముఖ్యమన్నారు.ఇవి ఏవీ మదనపల్లె మున్సిపాలిటీలో చేసినట్లు ఎక్కడైనా రికార్డులు వున్నాయా అని ప్రశ్నించారు.ఆయా బోర్ల వద్ద క్రాష్ పోగ్రాం చేయడానికి టీం తిరగాలి,ఎక్కడ,ఎప్పుడూ తిరగారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వంలో దళారులు కుమ్మక్కై ట్యాంకర్ల ద్వారా సరఫరా పేరుతో అక్షయపాత్ర బయటకు తీశారన్నారు.ప్రభుత్వ బోర్లలో నీరు రాని పరిస్థితులలో ప్రభుత్వం ప్రయివేటు బోర్లు స్వాధీనం చేసుకుని,రైతులకు డబ్బు చెల్లించి సరఫరా చేసే వారని,అది సాధ్యం కాని పక్షంలో ట్యాంకర్ల ఏర్పాటు చేస్తారని వివరించారు.గత వైసీపీ పాలనలో ఎక్కడ కూడా ట్యాంకర్ల ఏర్పాటు చేయకుండా నీరు సరఫరా చేసి,ప్రజా ధనం వృధా కాకుండా అరికట్టడం జరిగిందని వివరించారు.గతంలో మున్సిపాలిటీ,పంచాయతీలో ప్రజలకు ఉచితంగా నీరు ఇవ్వాలని ఆర్వో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.మున్సిపల్ వార్డులలో ఉచిత తాగునీరు ఇచ్చిన ఘనత వైసీపీ పాలకులకు దక్కుతుందన్నారు.ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాలో జరుగుతున్న విషయంలో జిల్లా కలెక్టర్,స్పెషల్ ఆఫీసర్ దీనిపై దృష్టి సారించాలని కోరారు.మదనపల్లెలో కూటమి ప్రభుత్వ పాలనలో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.మున్సిపాలిటీ,పంచాయతీలలో పారిశుధ్య చర్యలు లోపించి వ్యాధులు వ్యాపిస్తున్నాయని వివరించారు.గ్రామాలలో వీధిదీపాలు వేయలేని దుస్థితి నెలకొందని,డ్రెయినేజీలను శుభ్రం చేయడం మరచిపోయారన్నారు.సర్పంచులు,మున్సిపాలిటీ పాలన ముగిసిన తరువాత స్పెషల్ ఆఫీసర్లు పారిశుధ్యం పట్టించుకోకుండా వున్నారని,నిధులు వినియోగం,గ్రామాలలో సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకుని జరుగుతున్న లోపాలపై విచారణ చేయాలని కోరారు.




# ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల విజేతలను అభినందించిన ఎస్పీ

(ప్రజా సీమ)

గుంటూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.కె. మొహిద్దీన్ భాష కుమారులు షేక్ అబ్రాహ్ అహ్మద్ మరియు షేక్ అకీయర్ అహ్మద్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫస్ట్ విన్నర్ మరియు టీమ్ విన్నర్గా నిలిచి కప్పులను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన పోటీలో విజేతగా నిలిచిన వారు శనివారం ఎస్పీ ని కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి, వారి విజయాన్ని ప్రశంసించారు. అదే విధంగా ఏ ఆర్ డీస్పీ శంకురయ్య కూడా వారిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, క్రీడారంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# 1/70 చట్టం పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేయాలి.

ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికి ఏపీ ఆదివాసీ జేఏసీ వినతి.

(ప్రజా సీమ).

1/70 చట్టం పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో ఇంప్లీట్ వేయాలని ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ....పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం జిల్లా కేంద్రంలో ఉన్న ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయమన్నారు.ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలను ముఖ్యంగా 1/70 చట్టాన్ని రద్దు చేయాలని లేదా సవరణ చేయాలని సుమారు 1700 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆదివాసీల జీవనాధారమైన భూమి నీరు అడవి సహజ సంపదలు పరిరక్షణ కోసం 1/70 చట్టం పరిరక్షణ కోసం సుప్రీం కోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఎంపీపీ మోడల్ స్కూల్ ఇంద్రపాలెంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టును పంపిణీ చేసిన పిఎస్ ఈశ్వర్ శాస్త్రి ఎంఈఓ 1.

(ప్రజా సీమ)

కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక ఎంపీపీ మోడల్ స్కూల్ ఇంద్రపాలెం నందు సిహెచ్ శ్రీనివాసరావు ప్రధాన ఉపాధ్యాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ఎంఈఓ1 పిఎస్ ఈశ్వర్ శాస్త్రి చేతులు మీదుగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టును పంపిణీ చేశారు. అనంతరం కాకినాడ రూరల్ ఎంఈఓ1 ఈశ్వర్ శాస్త్రి మీడ్ డే మీల్స్ ను పర్యవేక్షించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంపీపీ మోడల్ స్కూల్ నందు చదువుతున్న మొత్తం131 మంది విద్యార్థులకి నాణ్యమైన నోట్ బుక్స్ ,టెక్ట్స్ బుక్స్, షూస్ , సాక్సులు,బెల్ట్ ,బ్యాగ్ లు బాయ్స్ కి -59, మరియు గర్ల్స్ కి-72 మందికి విద్య కిట్లు ను పంపిణీ చేశామని అదేవిధంగా ఎ పి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు మెనూ ప్రకారంగా విద్యార్థిని విద్యార్థులుకి ప్రతి స్కూల్ విజిట్లో భాగంగా ఇంద్ర పాలెం ఎంపీపీ మోడల్ స్కూల్ నందు మిడ్ డే మీల్స్ ను పర్యవేక్షించడం జరిగిందని పత్రికాపూర్వకంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు,, ఐ. రాంబాబు, బి పద్మశ్రీ, టి. ధర్మావతి, ఏ. నాగేశ్వరరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.





# మధ్య తరగతి ప్రజల ప్రామాణిక నమ్మకం టాటా ఉత్పాదనలు








## ఘనంగా మార్కెట్లోకి సియెర్రా ఈవి, టియాగో ఈవి

## నూతన ఉత్పాదనలను విడుదల చేసిన జేబి శ్రీనివాస్, డిటిఓ మురళీమోహన్


తిరుపతి,(ప్రజా సీమ)

ప్రపంచవ్యాప్త గుర్తింపు కలిగి మధ్యతరగతి ప్రజలకు ప్రామాణిక నమ్మకాన్ని సంపాదించుకున్న టాటా నూతనంగా ఆవిష్కరించిన సియెర్రా ఈవి, టియాగో ఈవి, టియాగో పెట్రోల్ వర్షన్ లను శనివారం తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మన్నెం శ్రీనివాస ప్రసాద్ (జేబి శ్రీనివాస్), జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. తిరుపతి రూరల్ పరిధిలోని విజయభారతి ఆటోమొబైల్స్ లో ఈ నూతన ఆవిష్కరణ కార్యక్రమం ఆటోమొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సభాపతి వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేబి శ్రీనివాస్ మాట్లాడుతూ టాటా సంస్థ తయారు చేసే వాహనాలకు మధ్యతరగతి ప్రజల నుండి మంచి డిమాండ్ ఉంటుందని, ఎంతో మన్నికగా మనిషి ప్రాణానికి విలువనిచ్చి కార్లను తయారు చేస్తారని చెప్పారు. డిటిఓ మురళీమోహన్ మాట్లాడుతూ రతన్ టాటా ఎంతో నాణ్యతతో కూడిన ఉత్పాదనలను దేశానికి అందించాలని లక్ష్యంతో సంకల్పించేవారన్నారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షల మేరకు రాబోయే కాలంలో పర్యావరణహితంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ పెద్ద ఎత్తున ప్రజల వినియోగం కోసం తీసుకొస్తున్నారన్నారు. ప్రజలు ముఖ్యంగా వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు, వాహనాన్ని నడిపేటప్పుడు సరైన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని చెప్పారు. ఆటోమొబైల్స్ ఎండి వెంకటరమణ మాట్లాడుతూ విజయభారతి ఆటోమొబైల్స్ ద్వారా ఈ ఏడు ప్రతి నెల 150 వాహనాలకు తగ్గకుండా అమ్మకాలు చేస్తున్నామని, గత నెలలో 205 వాహనాలు ఈ షో రూమ్ నుండి డెలివరీ చేశామన్నారు. టాటా ఉత్పాదనలు అంటే మన్నికకు బ్రాండ్ అని, వీఐపీ, వీవీఐపిల కాన్వాయ్ లలో కూడా టాటా సంస్థ తయారు చేసిన వాహనాలని వినియోగిస్తారని గుర్తు చేశారు. ఇక నూతనంగా మార్కెట్లోకి విడుదల చేసిన సియెర్రా ఈవి, టియాగో ఈవిలకు బుకింగ్ ప్రారంభించామని, సియెర్రా ఈవి 18.79 లక్షలు, సియెర్రా ఈవీ, 4.69 లక్షల నుంచి ప్రారంభ ధరగా నిర్ణయించామన్నారు. టాటా సియెర్రా ఈవీ రెండు బ్యాటరీ వేరియంట్ల లో అందుబాటులో ఉందని, 15 నిమిషాల ఛార్జింగ్ తో 250 కిమీ వెళ్ళవచ్చన్నారు. ఈ వేరియంట్ యూఏఈలో ఉన్న ఎత్తైన ఇసుక దిబ్బపై తన సామర్థ్యాన్ని నిరూపించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ టిఎస్ఎం గౌతమి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శివశంకర్, కెనరా బ్యాంకు రీజనల్ హెడ్ ఉమా రాఘవనాథ్, ఇండియన్ బ్యాంక్ క్రెడిట్ జనరల్ మేనేజర్ నరేష్, ఆటోమొబైల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంకు గట్టెం మాణిక్యాలరావు విరాళం

(ప్రజా సీమ)

ఆలయాల కు దాతల ప్రోత్సాహం అవసరం అని పాస్ట్ గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు శనివారం తాడేపల్లిగూడెం పట్టణంసత్యవతి నగర్ లోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద కైండ్ నెస్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తిరుమల్ల సూరిబాబు అధ్యక్షతన ప్రత్యేక పూజలు జరిగాయి ఆలయకమిటీ చైర్మన్ డైమండ్స్ సెక్రటరీ లయన్ కాళ్ళ గోపి కృష్ణ కమిటీ సభ్యులు అమ్మవారి విశిష్టత తెలియచేస్తూ ఆలయ సంప్రదాయం తో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా గట్టిం మాణిక్యాలరావు సరోజినీ దంపతులకు అమ్మవారికి ఆషాడం సారి చీర పసుపు కుంకుమలు అందించిన ఆలయం అభివృద్ధి కి రు 25000 నగదు విరాళం అందించారు.. ఈసందర్భంగా గట్టిం మాణిక్యాల రావు మాట్లాడుతూ అమ్మవారి విశిష్టత పురప్రజలు నమ్మకం అని అందరికి అమ్మవారి దీవెనలు



అందలని రైతులకు వర్షం చాలా అవసరశీ అని అ మ్మవారి అనుగ్రహం తో వర్షాలు సం వృద్ధిగా పడాలని ప్రార్ధించారు రీజియన్ ఛైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు స్కంద షష్ఠి ఐన ఈ రోజున లయన్ గట్టిం మాణిక్యాల రావు గారి కుటుంబం ఆలయ అభివృద్ధి కి సహకారం అమ్మవార్కి ఆషాడం సందర్భంగా వర్షం కోసం అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు స్ఫూర్తి దాయకం అని పూజల్లో పాల్గొన్న గట్టిం నవీన్ సింధు గట్టిం ప్రవీణ్ కృష్ణ భవాని దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ. సభ్యులు యస్ వి. రంగారావు మురళీ. ఎరుబండి సతీష్. జనసేన నేత రమేష్..కైండ్ నెస్ సభ్యులు లయన్స్ అల్లుశ్రీనివాస్ బాలాజీ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు

# రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

## ఆర్17 పట్టాలకెక్కనుందని ప్రచారం

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.



# ప్రియాంకచోప్రా బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల

మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.




# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రష్మిక మందన్న సక్సెస్‌కు అదే కారణం.

# బృందా మాస్టర్ ప్రశంసలు



**మైసా చిత్రంలో నటిస్తున్న రష్మిక మందన్న**

**ఈ సినిమాలో ఓ పాట కొరియోగ్రాఫ్ చేస్తున్న బృందా మాస్టర్**

**రష్మిక కష్టం, ప్రిపరేషన్ అద్భుతమని ప్రశంస**

అంకితభావమే ఆమె విజయానికి కారణమన్న మాస్టర్ఎంత నొప్పితో ఉన్నా ఫోకస్ మాత్రం తగ్గదని వెల్లడిఇలాంటి హీరోయిన్లు అరుదుగా ఉంటారని ప్రశంసస్టార్ హీరోయిన్ రష్మిక మందన్న అంకితభావమే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న 'మైసా' చిత్రంలోని ఓ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్న ఆమె.. రష్మిక పనితీరుపై సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేశారు."రిహార్సల్స్ నుంచి షూటింగ్ వరకు నువ్వు పడిన కష్టం, ప్రిపరేషన్ అద్భుతం. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ఇంత క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడే తత్వం ఉన్న హీరోయిన్‌ను చాలా అరుదుగా చూశాను. నేను చెప్పిన ప్రతి కరెక్షన్‌ను చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేశావు. నొప్పిలో ఉన్నా నీ ఫోకస్ ఏమాత్రం తగ్గదు. ఈ సినిమా కోసం నువ్వు చేసిన శ్రమ ప్రేక్షకులకు తెరపై స్పష్టంగా కనిపిస్తుంది" అంటూ బృందా మాస్టర్ రాసుకొచ్చారు.'మైసా' చిత్రంలో రష్మిక ఓ గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనుంది. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే ఈ పాత్రపై ఇప్పటికే ఆసక్తి పెరిగింది. ఈ సినిమాలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం జేక్స్ బిజోయ్ అందిస్తుండగా, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.

# ఓటిటిలోకి బాలన్..ది బాయ్





'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ – ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ – ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

# చిరంజీవికి పెళ్లికార్డు అందించిన బండ్ల గణేశ్

**కుమార్తె జనని వివాహానికి మెగాస్టార్ చిరంజీవిని ఆహ్వానించిన బండ్ల గణేశ్**

**చిరంజీవి తనకు అన్నయ్య లాంటి వారని బండ్ల గణేశ్ భావోద్వేగ ట్వీట్**

**ఆగస్టు 16న హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో జనని వివాహం**



ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి దంపతులను సాదరంగా ఆహ్వానించారు. శనివారం చిరంజీవి నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన బండ్ల గణేశ్, ఆగస్టు 16న జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ చిరంజీవి, సురేఖ దంపతులకు వివాహ పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. "నేను చిత్ర పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తినిచ్చిన అన్నయ్య చిరంజీవి గారి ఆశీస్సులు లభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. చిరంజీవితో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఉజీఖఋఅఋబతీఋఝఋఋఎ అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజ చిలుకూరితో జరగనుంది. ఆగస్టు 16న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఈ పరిణయ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే మే నెలలో జరిగిన నిశ్చితార్థం, పసుపు కుంకుమ కార్యక్రమాలకు చిరంజీవి, చంద్రబాబు సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

## ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్

రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికాఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పోస్టర్ అభిమానులను కూరుఉన్న హైర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో స్పష్టంగా తెలుస్తోంది.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma